

# రాష్ట్రం సాధించేంత వరకు కలానికి పదును పెట్టండి

5లో



## తెలంగాణ సాధించేవరకు

# కలానికి పదును పెట్టండి

నిర్మల్, మేజర్ న్యూస్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యేంత వరకు కవులు, రచయితలు తమ కలానికి పదును పెట్టాలని తె . రా.వే రాష్ట్ర అధ్యక్షులు జులూరు గౌరి శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం రాజరాజేశ్వర గార్డెన్‌లో జరిగిన తెలంగాణ రచయితల వేదిక 6వ మహాసభలకు ఆయన అధ్యక్షత వ హించారు. ఈసభలు ఉద్యమానికి దశ నిర్దేశం చూపాయని ఆయన అన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ ప్రజలను అణగదొక్కేందుకు సీమాంధ్ర పెత్తాందార్లు కుట్రలు పన్నారని వారి కుట్రలను భగ్నం చేసే విధంగా రచయితలు తమ ఛతురాతను చాటే విధంగా ముందుకు సాగలన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఎందరో మంది కవులు, కళాకారులున్నారని వారిని గుర్తించేందుకు జిల్లాలో మరోమారు ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేస్తామన్నారు. జాతీయ అవార్డు గ్రహీత సదాశివాన్ని ఇచ్చిన ఆదిలాబాద్ జిల్లా పురిటిగడ్డని ఆయన కొనియాడారు. జిల్లా కేంద్రంలో సదాశివ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన అంత్యక్రియాలకు హాజరైన జిల్లా కలెక్టర్, విద్యావేత్తా చుక్క రామయ్యలను కోరమని అయినప్పటికి ఎటువంటి హామీ రాలేదని తమ వేదిక ఆధ్వర్యంలో త్వరలో ముఖ్యమంత్రిని కలిసి విన్నపిస్తామన్నారు. కాగా ఆదిలాబాద్ జిల్లాలో మొదటిసారిగా నిర్మల్‌లో మహాసభలు జరగడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈసదస్సులకు సహకరించిన వారంద రికి ప్రేత్యేక కృతజ్ఞాతలు తెలిపారు.

### మాజీ పార్లమెంట్‌సభ్యులు ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ...

ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్‌పట్టణంలో తెలంగాణ రచయితల వేదిక 6వ రాష్ట్ర మహాసభలను జరుపడం శుభపరిణామని తాను గతంలో కూడా కవులకు, ర చయితలకు ఎంతో సహకరించేవాణ్ణేనని భవిష్యత్‌లో కూడా వారికి సహకరిస్తానని ఈసందర్భంగా చెప్పారు. జిల్లా కేంద్రంలో కవుల, రచయితల ఆడిటోరియాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణపై తన వైఖరిని చెప్పాలని ఒక రచయిత మాజీ ఎంపీ ఇంద్రకరణ్‌రెడ్డిని అడుగగా సెప్టెంబరు 15లోపు తెలంగాణ ప్రకటించకుంటే తాను కాంగ్రెస్‌ను విడిచి బయటకు వస్తానని ఈసందర్భంగా ఆయన చెప్పారు. తాను తెలంగాణకు క ట్టుబడి ఉన్నానని ఈసందర్భంగా సభ ముఖంగా హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు రచయితల ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కాగా తెలంగాణ రచయితలు రచించిన పుస్తకాలను అమ్మేందుకు ప్రాంగణంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎల్. నర్సింహారెడ్డి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు జులిరి గౌరి శంకర్, జిల్లా అధ్యక్షులు పూదరి నారాయణ, ఆన్ఇండియా ఎడిటర్ కంకశాల అశోక్, నమస్తే తెలంగాణ ఎడిటర్ అల్లం నారాయణ, విమలక్క, జుగంటి జగన్నాథం, వేదకుమార్, జానపద పరిశోధకులు జయదీర్ తిరుమలరావు, తెలంగాణ లయర్స్ జాగ్ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, తెలంగాణ రచయితల సంఘం సింగిడి కన్వీనర్ స్కైబాబా, ప్రధాన కార్యదర్శి సుర్యపెల్లి సుజాత, అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు నరిమెల భాస్కర్, అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక ప్రచార కార్యదర్శి ప్రభాకర్, నాళేశ్వరం సంకెపల్లి మహేంద్రవర్మ, వసంతరావుదేశ్‌పాండే, అన్నవరం దేవేందర్, బి. మురళీధర్, డాక్టర్ దామెర రాములు, అప్పాల చక్రధరి, పత్తి శివప్రసాద్, గోపాని రవీందర్, గుండి రామ్‌కుమార్, సిద్ధి వీరయ్య, మడిపెల్లి భద్రయ్య, తుమ్మల దేవరావు, మిత్ర, సహాయ అధ్యక్షులు డాక్టర్ కృష్ణంరాజు, మురళీధర్, తదితరులు ఉన్నారు.

## సామాజిక కోణంలోనే రచనలు రావాలి



మాట్లాడుతున్న ఇంద్రకరణ్‌రెడ్డి



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి ఎల్. నర్సింహారెడ్డి

## ఉద్యమానికి దిశ నిర్దేశం చూపిన తె.రా.వే. సభలు

## తె.రా.వే రాష్ట్ర అధ్యక్షుడు జులూరు గౌరి శంకర్

## భారీగా తరలివచ్చిన కవులు, రచయితలు




సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు

## హైకోర్టు న్యాయమూర్తి ఎల్. నర్సింహారెడ్డి

నిర్మల్,... సామాజిక కోణంలోనే రచయితలు రచనలను రాయాలని హైకోర్టు న్యాయమూర్తి ఎల్. నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని రాజరాజేశ్వర గార్డెన్‌లో తెలంగాణ రచయితల వేదిక 6వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కవులు, రచయితలు రచించేవి సామాజానికి ఉపయోగపడే విధంగా రచించాలని ఆయన సూచించారు. భారతదేశంలో కవులకు, రచయితలకు ఎంతో ప్రత్యేకతతో ప్రజలు వారిని ఆధారిస్తారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రచయితలకు ప్రత్యేక గుర్తింపు ఉందని వీరు రచించిన కథనాలను కొందరు వేరే విధంగా మలుచుకొని వాటిని గొప్పవిగా చెప్పుకొని ముందుకు సాగుతున్నారని కాని అసలైన కవులను, రచయితలను ప్రభుత్వం గుర్తించాల్సిన అవశ్యకత ఎంతైన ఉందన్నారు. తెలంగాణ జిల్లాలో కవులకు, కళాకారులకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఆ గుర్తింపును కవులు, రచయితలు అన్ని వేళాల కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈప్రాంత రచయితలు రచించిన రచనలను కొందరు పెత్తాందార్లు వాటిని వేరే విధంగా మలచి పెద్దవిగా చూయించి పబ్బం గడుపుకుంటున్నారని కాని నిజమైన కవులు, రచయితలను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. కవులకు, రచయితలకు ప్రతియేటా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కవులకు కూడా ప్రత్యేక పురస్కారాలు ప్రకటించాలని ఆయన కోరారు. ఈమహా సభల కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు జులిరి గౌరి శంకర్, జిల్లా అధ్యక్షులు పూదరి నారాయణ, ఆన్ఇండియా ఎడిటర్ కంకశాల అశోక్, నమస్తే తెలంగాణ ఎడిటర్ అల్లం నారాయణ, విమలక్క, జుగంటి జగన్నాథం, వేదకుమార్, జానపద పరిశోధకులు జయదీర్ తిరుమలరావు, తెలంగాణ లయర్స్ జాగ్ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, తెలంగాణ రచయితల సంఘం సింగిడి కన్వీనర్ స్కైబాబా, ప్రధాన కార్యదర్శి సుర్యపెల్లి సుజాత, అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు నరిమెల భాస్కర్, అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక ప్రచార కార్యదర్శి ప్రభాకర్, నాళేశ్వరం సంకెపల్లి మహేంద్రవర్మ, వసంతరావుదేశ్‌పాండే, అన్నవరం దేవేందర్, బి. మురళీధర్, డాక్టర్ దామెర రాములు, అప్పాల చక్రధరి, పత్తి శివప్రసాద్, గోపాని రవీందర్, గుండి రామ్‌కుమార్, సిద్ధి వీరయ్య, మడిపెల్లి భద్రయ్య, తుమ్మల దేవరావు, మిత్ర, సహాయ అధ్యక్షులు డాక్టర్ కృష్ణంరాజు, మురళీధర్, తదితరులు ఉన్నారు.

పబుతః భూములు